నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బంజారాహిల్స్,జనవరి 3: చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ కేబుళ్ల మరమ్మతులు, ఇతర పనుల కారణంగా టీఎస్పీడీసీపీఎల్ బంజారాహిల్స్ సబ్ డివిజన్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బంజారాహిల్స్ ఏడీఈ గోపి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

- ఫిలింనగర్ సబ్ స్టేషన్ పరిధిలోని ఫిలింనగర్ సాయిబాబా ఆలయం, సీవీఆర్ న్యూస్ చానెల్ ఏరియా, మురళీమోహన్ నివాసం ఏరియా,
- జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 22 సబ్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 25 నుంచి 32 ప్రాంతాల్లో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కరెంట్ సరఫరా ఉండదు.
- జూబ్లీహిల్స్ సబ్ స్టేషన్ పరిధిలోని రోడ్డు నంబర్ 36, 40, 41, 42, 43, 44, 39 ప్రాంతాల్లో ఉదయం 10నుంచి 11గంటల వరకు కరెంట్ ఉండదు.
- కావూరి హిల్స్ ఫేజ్-2, అమర్‌సొసైటీ, ఆర్ట్ గ్యాలరీ లేన్, దుర్గం చెరువు ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 నుంచి 1గంటవరకు కరెంట్ సరఫరా ఉండదు.
- మాదాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని ఎన్‌సీసీ బిల్డింగ్ ఏరియా, నెక్టార్‌గార్డెన్ ఏరియా, రత్న దీప్ సూపర్ మార్కెట్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 1నుంచి 2 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదు.
- రోడ్డు నంబర్ 22 సబ్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 10, 10(సి), 25 నుంచి 29వరకు, డైమండ్ హౌస్ తదితర ప్రాంతాల్లో,
- రహేజా సబ్ స్టేషన్ పరిధిలోని డెల్టా టెక్నాలజీస్, జంప్ జోన్ స్కూల్ ఏరియా, గపూర్ నగర్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5వరకు కరెంట్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.

శుభాకాంక్షలు: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శుక్రవారం ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కార్మిక సంఘం నాయకులు రాముడు యాదవ్,నారాయణ తదితరులు - బండ్లగూడ, జనవరి 3

ప్రతి మహిళ సావిత్రీబాయి కావాలి

జయంతి కార్యక్రమంలో పలువురు వక్తలు

మణికొండ, జనవరి 3: విద్యార్థులు మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని మణికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపాల్ దశరథ్, కౌన్సిలర్ రామకృష్ణారెడ్డిలు అన్నారు. శుక్రవారం పాఠశాలలో ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాము లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మీశ్రీ, శ్రావణ్‌కుమార్, బాల్‌రె డ్డి, కుమార్, నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజంలో మార్పు రావాలి

శంషాబాద్ రూరల్: ప్రతి మహిళ సావిత్రీబాయి కావాలని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. శంషాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల మహిళలకు విద్యతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పిన తొలి మహిళగా ఆమె గుర్తింపు తీసుకువచ్చిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మంచర్ల మోహన్‌రావు, చిన్న గండురాజేందర్, వెంకట్‌రెడ్డి, రాచమల్ల రమేష్,గంటిచ రణ్,భిక్షపతి, రాజునాయక్, రమేష్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్ లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లేష్, విక్రంకుమార్, ఎర్ర వెంకటేష్, కేవై ప్రణయ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి (ఎడిటర్)

మైలార్‌దేవ్‌పల్లి: ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీల విద్యాభివృద్ధి, హక్కుల కోసం కృషి చేసిన తొలితరం ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే అని గణేష్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి అన్నారు.అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీబాయి, జ్యోత్న, శిరీషా, మాణిక్యంరెడ్డి, మద్దిలేటి, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికల విద్యతో సమానత్వం

వెంగళరావునగర్: బాలికల విద్యతో సమాజ అభ్యున్నతి సాధ్యమని శ్రీనిధి స్కూల్స్ డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్‌రావు అన్నారు. మధురానగర్ లని శ్రీనిధి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో శ్రీనిధి స్కూల్స్ ప్రిన్సిపాల్ గీత, ఉపాధ్యాయులు విమల,రాజేశ్వరి,కొమరవెల్లి, జ్యోతి, రావత్, సీమ, భవానీ,కల్పన,సుమ,శ్రీలక్ష్మి,జీనత్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో..

గణేష్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు



ప్రభుత్వ పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి,మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్, విద్యా కమిటీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి ,ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. - బండ్లగూడ

హిమాయత్‌నగర్: నారాయణగూడలోని బీజేఆర్ కాలేజీలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న పీఎస్‌ఎన్ మూర్తి

ఎర్రగడ్డ: ప్రముఖ సంఘ సేవకురాలు సావిత్రీబాయి పూలే జయంతిని బోరబండలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బోరబండ డివిజన్ అధ్యక్షుడు బొట్టుశివ , విగ్రహ పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైభీమ్ యాదగిరి, దశరథం, రమేష్, నారాయణరెడ్డి, అబ్బాస్, శివ, తులసీరాం, శంకర్, రాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాళ్లకు ఘన సన్మానం

మణికొండ: భారతదేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలిగా పని చేసిన సావిత్రీబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా నేటి ఉపాధ్యాయులు పని చేయాలని కౌన్సిలర్ జి.శివారెడ్డి అన్నారు. కోకాపేట్ ఉన్నత పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.అలివేలు, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య, సమసమాజ స్థాపన కోసం

హిమాయత్‌నగర్: నాణ్యమైన విద్య, సమసమాజ స్థాపననే ఆశయంగా సావిత్రీ బాయి పూలే విశేషంగా కృషి చేశారని పలువురు వక్తలు పేర్కొన్నారు. నాణ్యమై విద్య సమ్మిళిత సమా జం- సావిత్రిబాయి పూలే ఆశయం అనే అంశంపై శుక్రవారం నారాయణ గూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సదస్సు జరిగింది.దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గడ్డం ఝాన్సీ అధ్య క్షతన జరిగిన సదస్సుకు బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సి పాల్ విజయ్‌కుమార్,ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్వైజర్ పీఎస్ఎన్ మూర్తి, ఆంధ్ర మహిళాసభ ప్రొఫెసర్ వై.వసుందర హాజరై మాట్లాడారు.ఈ సదస్సులో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ రామలక్ష్మి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు డాక్టర్ గడ్డం ఆదాము,డాక్టర్ గంగాధర్, నాగరత్నం పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు

వెంగళరావునగర్: మహిళా ఉపాధ్యాయలను సత్కరించిన శ్రీనిధి స్కూల్స్ డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్‌రావు

సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బొట్టుశివ, యాదగిరి తదితరులు

బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 3లోని లేబర్ అడ్డా వద్ద సావిత్రీ బాయి పూలే జయంతిని శుక్రవారం బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణ, సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి దోరపల్లి రమేష్, జిల్లా అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొని సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.- - బంజారాహిల్స్

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



48 గంటల ధర్నాపై అధికారులకు మెమోరండం అందజేస్తున్న నాయకులు

మణికొండ, జనవరి 3: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడుస్తున్నా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించకపోవడం దుర్మార్గమని సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు వీరేశం, సీఐటీయూ గండిపేట కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ జిల్లా అధ్యక్షుడు యాదగిరిలు అన్నారు. 48 గంటల ధర్నా నిర్వహిస్తున్నట్లు బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర, మణికొండ మున్సిపాలిటీ మేనేజర్ శ్రీధర్, నార్సింగి మున్సిపాలిటీ అధికారులకు శుక్రవారం మెమోరండం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ 48 గంటల పాటు అన్ని మున్సిపల్ కార్యాలయాల ఎదుట ఈ నెల 6 (సోమవారం)న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో, మున్సిపల్ కార్పొరేషన్‌లో, మున్సిపాలిటీల్లో సుమారు 65 వేల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎన్ఎంఆర్ పిక్స్డ్ పే డైలీ వైస్ తదితర పద్ధతుల్లో పని చేస్తున్నారన్నారు. సిబ్బంది పర్మినెంట్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి ప్రభుత్వ సంక్షేమాలు అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు సురేష్, నవీన్, కోశాధికారి నరేందర్, సి.హెచ్.వెంకటేష్, జగన్‌మోహన్‌రావు, మల్లేష్, సుభాష్, రామాంజనేయులు, శ్రీధర్, తౌఫిక్, కృష్ణ, సి.హెచ్.రాము, లక్ష్మీ నారాయణ, నర్సింహా, జనార్దన్‌రెడ్డి, మహిపాల్, హైమద్, శ్రీధర్, వంశీ పాల్గొన్నారు.

సీవరేజీ సమస్యలు లేకుండా చర్యలు

జూబ్లీహిల్స్,జనవరి 3: ప్రజలకు సీవరేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రహ్మత్‌నగర్ డివిజన్ వినాయక్ నగర్‌లో రూ.9.40 లక్షల వ్యయంతో చేపట్టిన సీవరేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బస్తీ ప్రతినిధులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

శంషాబాద్ రూరల్, జనవరి 3 : మార్కెట్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎస్‌వీజీ డెవలపర్స్ చైర్మన్ ఈగ గిరిబాబు, రాచమల్ల సురేష్‌లు శుక్రవారం గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్కెట్‌కు వచ్చే రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి శేఖర్‌ను సన్మానించారు.

రాష్ట్ర తెలంగాణ పోలీస్ అకాడమీలో సావిత్రీబాయి పూలే జయంతి,మహిళా టీచర్స్ డే సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసిన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ అభిలాషబిస్ట్,డిప్యూటీ డైరెక్టర్లు,అసిస్టెంట్ డైరెక్టర్లు, రమణ, ప్రసాద్,భూపాల్,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. - బండ్లగూడ,జనవరి 3

మణికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కౌన్సిల్ రామకృష్ణారెడ్డి తదితరులు.

గృహిణి అదృశ్యం

ఖైరతాబాద్, జనవరి 3 : గృహిణి అదృశ్యమైన ఘటన బంధువులు, పోలీసులను పరుగులు పెట్టించింది. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం..ఎల్లారెడ్డిగూడలోని గృహశిల్పి శుభాంజలి అపార్ట్‌మెంట్స్‌లో ఆడేపు ప్రభు, దుర్గా మాధవి దంపతులు నివాసం ఉంటున్నారు. ఆయన పెద్ద కుమార్తె సృజనకు ఇటీవల వివాహం జరిగింది. ఈ నెల 2న ప్రభు ఆఫీసు పని మీద వెళ్లి రాత్రి 8గంటలకు ఇంటికి తిరిగొచ్చాడు. ఆ సమయంలో ఇంటికి తాళం వేసి ఉండగా తన దగ్గర ఉన్న తాళంతో తలుపులు తెరిచి చూడగా, భార్య కనిపించలేదు. ఆమె కోసం ఆరాతీసినా ఫలితం లేదు. దీంతో ఆమె ఫోన్‌కు కాల్‌చేయగా, ఇంట్లోనే ఓ బెడ్‌రూమ్‌లో రింగ్ అయ్యింది. దీంతో ఫోన్‌ను తీసుకొని పరిశీలించగా, అందులో తాను సూసైడ్ చేసుకుంటున్నట్లు సూసైడ్ నోట్‌తో పాటు సెల్ఫీ వీడియో ఉంది. దీంతో వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు ఆమె ఆచూకి కోసం గాలింపు చేస్తున్నారు.

కోకాపేట్‌లో అగ్ని ప్రమాదం

కోకాపేట్‌లో నిర్మాణంలో ఉన్న ఓ బిల్డింగ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానిక ప్రజలు, భవనంలో పని చేస్తున్న కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వివరాల ప్రకారం కోకాపేట్ నియో పోల్స్ మై హోమ్ గ్రూప్ అపార్ట్‌మెంట్‌లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. షాట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు గ్రహించారు. - మణికొండ

మంచినీరు...కాదు కలుషిత నీరు

- సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల యుద్ధం
- తాగునీటి విషయమై మేయర్, కార్పొరేటర్ పరస్పర ఆరోపణలు

బండ్లగూడ,జనవరి 3 : మేయర్, కార్పొరేటర్ మధ్య సోషల్ మీడియా వేదికగా యుద్ధం కొనసాగుతుంది.మంచినీటి సమస్యపై ఇద్దరు వేర్వేరుగా విరుద్ధ ప్రకటనలను సోషల్ మీడియా వేదికగా పాలు పంచుకుంటున్నారు. బండ్లగూడ జాగీర్ ప్రజలకు హిమయాత్‌సాగర్ నుంచి మంచినీటిని అందించేందుకు మేయర్ లతాప్రేమ్‌గౌడ్ ఆరు కోట్లతో చర్యలు చేపడుతున్నట్లు చెప్పు

హిమయాత్ సాగర్ నీళ్లు పూర్తి కలుషితం
సాగర్‌గౌడ్, కార్పొరేటర్

హిమాయత్ సాగర్ పరిసర ప్రాంతాల నుంచి వస్తున్న నీళ్లు హిమయాత్ సాగర్‌లో కలుస్తున్నాయన్నారు. ఇప్పుడు ప్రజలకు హిమయాత్ సాగర్ నీటిని అందిస్తే ప్రజలు అనేక రోగాల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని కార్పొరేటర్ సాగర్‌గౌడ్ వీడియోల ద్వారా వివరిస్తున్నారు.

కుంటుండగా కార్పొరేటర్ సాగర్‌గౌడ్ హియాత్‌సాగర్‌లో వ్యర్థ పదార్థాలకు చెందిన నీరు కలుస్తుందని ఆ నీరు అంతా మంచిది కాదని ప్రజలకు వాట్సప్ గ్రూప్‌లో పోస్టులు పెడుతున్నారు.దీంతో సొంత పార్టీలో ఇలాంటి ఘటనలు చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులతో పాటు ప్రజలు విష్మయానికి గురి అవుతున్నారు.

మేయర్ పదవి దక్కనందుకే..

స్థానిక ఎమ్మెల్యేను కాదని మేయర్ పదవిని దక్కించుకున్నందుకు తమ ఎదుగుదలను ఓర్వలేక ఇలాంటి ఆరోపణలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురు చేస్తున్నారని మేయర్ లతాప్రేమ్‌గౌడ్ అన్నారు.తాము ఎన్నికైన నాటి నుంచి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనేక అభివృద్ధి పనులను చేపట్టామన్నారు.
లతాప్రేమ్‌గౌడ్, మేయర్

దేవాలయాలను రక్షించుకోవాలి

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ శ్రీనివాస బంగారయ్య శర్మ

ఖైరతాబాద్, జనవరి 3 : హైందవ ధర్మాన్ని, దేవాలయాలను పరిక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ప్రముఖ ఆధ్యాత్మిక శాస్త్రవేత్త బ్రహ్మశ్రీ పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ అన్నారు. విశ్వ హిందూ రక్షా పరిషత్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పరిషత్ జాతీయ మహిళా అధ్యక్షురాలు నడింపల్లి యమునా పాఠక్‌తో కలిసి మాట్లాడారు. మొగల్ దండయాత్ర తర్వాత భారతదేశంలో అనేక గుళ్లను కూల్చివేశారని, ఆ వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. బ్రిటిష్ వారి ఆక్రమణ తర్వాత గుళ్ల వ్యవస్థను ఎండోమెంట్‌కు మార్చి ప్రజలకు, గుడికి సంబంధం లేకుండా చేశారన్నారు. హైందవ ధర్మం గుడులపై ఆధార పడి ఉంటుందని, ప్రతి ఒక్కరి జీవన విధానం దానితో ముడిపడి ఉంటుందన్నారు. దేవాలయాలను రక్షించుకునేందుకు విశ్వ హిందూ రక్షా పరిషత్ పనిచేస్తుందని, అందులో భాగంగానే మన గుడి-మన బలం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రతి హిందూ డేటాను నిక్షిప్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మన గుడి-మనబలం పోస్టర్లను విశ్రాంత ఐఏఎస్ అధికారి, మాజీ దేవాదాయశాఖ కమిషనర్ నందివెలుగు ముక్తేశ్వర రావు, ఆలయ దర్శిని మ్యాగజైన్ ఎడిటర్ లక్ష్మణ రావు, విశ్వ హిందూ రక్షా పరిషత్ జాతీయ అధ్యక్షులు గోపాల్ రాయ్, ప్రతినిధి చెరువు రాంబాబు, రాష్ట్ర అధ్యక్షులు రాఘవేంద్ర రావు, మహిళా అధ్యక్షురాలు దొంతి శిల్పా రెడ్డి, కమల, దయానంద్‌తో కలిసి ఆవిష్కరించారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న శ్రీనివాస బంగారయ్య శర్మ

బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

హైదర్‌గూడలోని మహాసభ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న శంకర్ ముదిరాజ్

హిమాయత్‌నగర్,జనవరి 3: కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం హైదర్‌గూడలోని మహాసభ రాష్ట్ర కార్యాలయంలో సావిత్రీబాయిపూలే జయంతిని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణనను ప్రాతి పదికగా తీసుకుని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారంగా సీట్లు కేటాయించి బీసీ వర్గాలు రాజకీయంగా ఎదిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మ హాసభ రాష్ట్ర, ప్రధాన కార్యదర్శులు సలేంద్ర శివయ్య,మద్దెల సంతోష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాస వెంకట్,నేతలు గోపరాజు,డాక్టర్ కావలి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మంచర్ల మోహన్‌రావుకు నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడిగా మంచర్ల మోహన్‌రావు

శంషాబాద్ రూరల్, జనవరి 3 : బీఆర్ఎస్ శంషాబాద్ మండలాధ్యక్షుడిగా మంచర్ల మోహన్‌రావును నియమించారు. శుక్రవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తకు సరైన సమయంలో మంచి గుర్తింపు ఉం టుందని వివరించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరక్టర్ బుర్కుంట సతీష్, మాజీ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్,మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు గౌస్ పాషా, చిన్నగండు రాజేందర్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్,రమేష్‌గౌడ్, రాజునాయక్, అశోక్,కొమ్మగోపాల్, మురళి, జంగయ్య, వీరచారి,నాగేష్‌యాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.అనంతరం నూతన అధ్యక్షుడు మోహన్‌రావు మాట్లాడుతూ సంక్రాతి త ర్వాత మండల , గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

బాలుడు అదృశ్యం

అశితోష్(ఫైల్)

వెంగళరావునగర్, జనవరి 3: ఆడుకోడానికి వెళ్లిన ఆరేళ్ల బాలుడు అదృశ్యమైన ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసు కున్నది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకా రం... ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ కుటుంబం రహ్మత్‌నగర్ వీడియో గల్లీలో నివాసం ఉంటుంది. శుక్రవారం బాలుడు (అశితోష్) ఆడుకోడానికి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆ బాలుడు ఎంతకీ తిరిగి రాలేదు. కంగారుపడిన కుటుంబీకులు బాబు కోసం అన్ని చోట్లా వెతికినా ఎక్కడ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని గాలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

పేకాట స్థావరం పై దాడి..

15 మంది అరెస్ట్

వెంగళరావునగర్,జనవరి 3: ఎల్లారెడ్డిగూడలోని ఓ అపార్ట్‌మెంట్‌లో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న స్థావరంపై పశ్చిమ మండలం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు.ఓ నిర్వాహకుడితో పాటు మరో 14 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డిగూడ లోని జయప్రకాశ్‌నగర్‌లోని శ్రీదివ్య ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లోని పెంట్ హౌస్‌లో జూదం ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం రాత్రి దాడి చేశారు. 15 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.47,020 స్వాధీనం చేసుకున్నారు. జూదం నిర్వాహకుడైన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి కాంపుడి ప్రసాద్(72)తో పాటు 14 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతా

బండ్లగూడ,జనవరి 3: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను కాలుష్య రహిత కార్పొరేషన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ కృషి చేయాలని కమిషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన వాలు పోస్టర్‌ను కమిషనర్ శరత్